క్లుప్తంగా

యూఎస్ఎఫ్ఐ నూతన కమిటీ ఎన్నిక



నూతన కమిటీ సభ్యులతో యూఎస్ఎఫ్ఐ సభ్యులు

కొడంగల్ రూరల్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం యూఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు దీపక్‌రెడ్డి, కొడంగల్ నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీశైలం ఆధ్వర్యంలో యూఎస్ఎఫ్ఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అధ్యక్షుడిగా నందు, ఉపాధ్యక్షుడిగా నాగేష్, కార్యదర్శిగా రామకృష్ణ, సభ్యులుగా మహేష్, వెంకటేష్, శివనంద, మహిళా అధ్యక్షురాలు వైష్ణవి, ఉపాధ్యక్షురాలు సౌమ్య, సభ్యులు స్వాతి, స్వప్న, అమూల్య, పల్లవి, అక్షిత, శకుంతల, పూజ, లక్ష్మి, ప్రియాంక, వినుస్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

పెద్దేముల్ ఇన్‌చార్జి డాక్టర్‌గా బుచ్చిబాబు



పెద్దేముల్: పెద్దేముల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇన్‌చార్జి డాక్టర్‌గా బుచ్చిబాబు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. నెల రోజుల క్రితం డిప్యూటీ డీఎంహెచ్‌ఓ రవీందర్ యాదవ్ ఇక్కడ విధులు నిర్వహించారు. బుధవారం నుంచి డాక్టర్ బుచ్చిబాబు విధులు నిర్వహించనున్నారు.

కేసీఆర్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యేలు



కేసీఆర్‌తో మహేశ్‌రెడ్డి, డాక్టర్ మెతుకు ఆనంద్

అనంతగిరి: బీఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్‌ను వికారాబాద్, పరిగి మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ మెతుకు ఆనంద్, మహేశ్‌రెడ్డి బుధవారం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిణామాలపై సుదీర్ఘంగా చర్చించారు.

జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా కృష్ణ ముదిరాజ్



నియామకపత్రం స్వీకరిస్తున్న కృష్ణ ముదిరాజ్

కుల్కచర్ల: మన ముదిరాజ్ రాష్ట్ర మహాసభ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీగా, చౌడాపూర్ మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా చిట్యాల కృష్ణ ముదిరాజ్ నియమితులయ్యారు. బుధవారం ఓల్డ్ ఎమ్మెల్యే కాలనీలోని మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు చొప్పరి శంకర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ ముదిరాజ్ మాట్లాడారు. క్షేత్రస్థాయిలో ముదిరాజ్ కులస్తుల అభ్యున్నతికి కృషిచేస్తానని పేర్కొన్నారు.

సర్వే నిర్వహణకు అధికారిక ఉత్తర్వులు రాలేదు

యాలాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సమగ్ర సర్వేపై అధికారిక ఉత్తర్వులు ఇంకా రాలేదని, ఈ సమస్యను జిల్లా అధికారులు వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయూ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు క్రిష్టారెడ్డి, రాములు పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ పుష్పలీలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా క్రిష్టారెడ్డి మాట్లాడారు. సర్వేలో పాల్గొంటున్న ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు ఇచ్చే పారితోషికం స్పష్టత లేదన్నారు. వీటితో పాటు సర్వేలో భాగంగా ఇళ్లకు వెళ్లే సమయంలో ఇంటి నెంబరు, ఇటీవల కేటాయించిన కొత్త నెంబర్లలో తేడాలున్నాయన్నారు. సర్వే సిబ్బందికి స్థానికంగా ఉండే అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు, జీపీ సిబ్బందిని సహాయకులుగా కేటాయించాలన్నారు. సర్వే ఉదయం నిర్వహిస్తే అందరూ అందుబాటులో ఉంటారని ఎంపీడీఓ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మొగులయ్య, మహేష్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ చారి, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.



తాండూరు రూరల్: గుండ్లమడుగు తండాలో సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ విశ్వప్రసాద్



బంట్వారం: సర్వే పత్రాలను పరిశీలిస్తున్న స్పెషల్ ఆఫీసర్ కమలాకర్‌రెడ్డి



మోమిన్‌పేట: సర్వేను పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి సదానందం తదితరులు

సమగ్ర కుటుంబ సర్వే షురూ

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే బుధవారం నియోజకవర్గంలోని ఆయా మండల పరిధిలోని పలు గ్రామాల్లో అధికారులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల ఎంపీడీవోలు, ప్రత్యేకాధికారులు సర్వేను పరిశీలించారు. సిబ్బందికి తీసుకోవలసిన జాగ్రత్తలు, అవసరమైన పలు సూచనలు చేశారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ సర్వేతో వెనుకబడిన కులాలను గుర్తించడంతో పాటు పేదరికంలో మగ్గుతున్న నిజమైన లబ్ధిదారులకు మేలు చేకూరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



పూడూరు: మన్నేగుడలో ఓ కుటుంబంతో మాట్లాడుతున్న డీపీఓ జయసుధ



కుల్కచర్ల: సర్వే నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



దారూరు: కుటుంబా సర్వే కోసం వివరాలు సేకరిస్తున్న ఎన్యూమరేటర్



దోమ: సర్వేను పరిశీలిస్తున్న ఎంపీడీఓ మహేశ్‌బాబు



దౌల్తాబాద్: సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్లు



దుద్యాల్: ఇంటింటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎన్యూమరేటర్లు



తాండూరు: ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్

చదువుతోనే విద్యార్థులకు భవిష్యత్

మండల నోడల్ ఆఫీసర్ నారాయణ

కొడంగల్ రూరల్: విద్యార్థులు కష్టపడి చదువుకుంటేనే భవిష్యత్ ఉంటుందని మండల నోడల్ ఆఫీసర్ నారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని హుస్సేన్‌పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన విద్యార్థులతో మాట్లాడారు. ధారాళంగా చదవడం, రాయడం తదితర అంశాలను పరిశీలించారు. పిల్లల హాజరు, పరిశుభ్రతను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు బహుమతులు అందిస్తూ క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దనందిగామ సీనియర్ ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, పాఠశాల హెచ్‌ఎం క్రాంతికుమార్, ఉపాధ్యాయురాలు సంధ్య తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో మండల నోడల్ అధికారి నారాయణ

సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలి



దివాకర్‌రెడ్డిని సత్కరిస్తున్న ఎంఈఓ చంద్రప్ప, ఉపాధ్యాయ బృందం

ప్రముఖ విద్యావేత్త, మోటివేటర్ దివాకర్‌రెడ్డి

బంట్వారం: విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని ప్రముఖ విద్యావేత్త, మోటివేటర్ దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన కోట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. భయం వీడి ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ప్రణాళిక బద్ధంగా చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించొచ్చన్నారు. అనంతరం ఎంఈఓ చంద్రప్ప, ఉపాధ్యాయ బృందం దివాకర్‌రెడ్డిని శాలువా కప్పి సత్కరించి జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చిరెడ్డి, యాదవ్‌రెడ్డి, మోహన్, వెంకట్, నర్సింహారెడ్డి, రాంరెడ్డి, తిరుమలయ్య, అంజయ్య, శ్రీనివాస్, ఫిజికల్ డైరెక్టర్ శివప్రసాద్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

బంట్వారం: అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని తాండూరు ఎమ్మెల్యే బి మనోహర్‌రెడ్డిని కోట్‌పల్లి నాయకులు బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా వారు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. అంతకు ముందు కోట్‌పల్లి మాజీ సర్పంచ్ విజయలక్ష్మి శాలువా కప్పి సత్కరించి మొక్క అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అంజయ్య, నక్కల బందయ్య, శివానందం తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేను సత్కరిస్తున్న మాజీ సర్పంచ్ విజయలక్ష్మి

విద్యాధికారి సేవలు మరువలేనివి

దోమ: మండలంలో విద్యాధికారిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న ఎంఈఓ హరిచందర్ సేవలు మరువలేనివని సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి, బీఎంపీ జిల్లా అధ్యక్షుడు పాత్లావత్ గట్యా నాయక్ పేర్కొన్నారు. బుధవారం దోమ మండల కేంద్రంలోని ఎస్‌జి గార్డెన్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన ఎంఈఓను శాలువ కప్పి, పూలమాల వేసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడారు. మండలంలో ఎంఈఓగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారని గుర్తు చేసుకున్నారు. ప్రతి పాఠశాలను విజిట్ చేసిన సందర్భంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులు, వంట కార్మికులతో చిరునవ్వుతో పలకరిస్తూ వివిధ అంశాలను పరిష్కరించేవారని పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తన విధులను బాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు, రాజకీయ నేతలు, ప్రజా సంఘాల నేతలు, తదితరులు పాల్గొన్నారు.



హరిశ్చందర్‌ను సన్మానిస్తున్న సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు రాజిరెడ్డి

చదువుతో పాటు క్రీడలు తప్పనిసరి



విద్యార్థులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కుల్కచర్ల: విద్యార్థులు చదువుతో పాటు తప్పనిసరిగా క్రీడల్లో రాణించాలని ముజాహిద్‌పూర్ జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాస్థాయి అథ్లెటిక్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం బుధవారం పాఠశాల ప్రాంగణంలో ఘనంగా సన్మానించారు. 800మీటర్ల పరుగు పందెంలో మనిషా ద్వితీయ స్థానం, 1500మీటర్ల విభాగంలో బి.శృతి తృతీయ స్థానంలో నిలిచారు. హైజంప్‌లో వి.నందిని ద్వితీయ స్థానం సాధించింది. అండర్14లో 600మీటర్ల పరుగులో అంకిత ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జనార్దన్‌రెడ్డి మాట్లాడారు. క్రీడల్లో రాణించి పాఠశాలకు, మండలానికి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు నరేందర్, పాండు, ప్రభాకర్, శ్రీనివాస్, మ్యాజిక్ బస్ కోఆర్డినేటర్స్ అరవింద్, రఘు తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ చికిత్సలు తప్పనిసరి

మండల పశు వైద్యాధికారి గీత

మోమిన్‌పేట: ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలను రైతులు తప్పనిసరిగా పశువులకు చేయించాలని మండల పశువైద్యాధికారి గీత పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని వెల్‌చాల్ గ్రామంలో ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్సలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమయానికి ఆవులు, గెదేలు చూడకట్టక పోతే పశు పెంపకం దారులకు నష్టంవస్తుందన్నారు. ఎదకు వచ్చిన వెంటనే గోపాల మిత్రకు సమాచారం అందించి సూది తీయించాలని ఆమె సూచించారు. అంతకు ముందు 23 ఆవులకు, గెదేలకు గర్భకోశ పరీక్షలు, 16 పశువులకు సాధారణ చికిత్సలు, దూడలకు నట్టలనివారణ మందులు వేసినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాల మిత్రలు, పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆవుకు గర్భకోశ పరీక్ష చేస్తున్న గీత

దళారులను నమ్మి మోసపోవద్దు

పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి

దౌల్తాబాద్: రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని అమ్ముకుని మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు. మండంలోని బాలంపేట, నందారం గ్రామాల్లో బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు గాయత్రి, ఏపీఎం సాయన్న, పీఏఎస్ సిబ్బంది ఎల్‌రెడ్డి, వెంకటేశ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

దోమలో...

దోమ: ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని ఎంపీడీఓ మహేశ్ బాబు తెలిపారు. దోమ మండల పరిధిలోని పాలేపల్లి, ఐనాపూర్, బ్రాహ్మణపల్లి, కిష్టాపూర్, కొండాయపల్లి, దిర్సంపల్లి గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని రైతులు వాటిని ఉపయోగించుకోవాలన్నారు. మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్ రావు, ఏపీఎం సురేశ్, సీసీలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్‌లో..

దుద్యాల్: మండల పరిధిలోని చిలుముల్ మైల్వార్ గ్రామంలో దుద్యాల్ తహసీల్దార్ కిషన్, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, హస్నాబాద్ గ్రామంలో కొడంగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ శివకుమార్ గుప్తా, కొడంగల్ తహసీల్దార్ విజయ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప తహసీల్దార్ విరేశ్ బాబు, ఏఈఓ జ్యోతి, రేణుక కాంగ్రెస్ నాయకులు మల్లేశం, భీములు, వెంకట్రాములు గౌడ్, పెద్ద నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.



అనంతగిరి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల తదితరులు



దౌల్తాబాద్: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకట్‌రెడ్డి

అనంతగిరిలో..

అనంతగిరి: రైతుల పట్ల ప్రభుత్వం అంకితభావంతో ఉందని మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం వికారాబాద్‌లోని అయ్యప్ప కాటన్‌మిల్లులో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడారు. రైతులు కనీస మద్దతు ధర పొందాలంటే పత్తి తేమశాతం 5నుంచి12 మధ్యలో ఉండే విధంగా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, మార్కెట్ కార్యదర్శి ముజ్రం, మండల అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్‌కుమార్, కౌన్సిలర్ చందర్‌నాయక్, సీనియర్ నాయకులు ఎర్రవల్లి జాఫర్, సర్ఫరాజ్, కృష్ణ, సూపర్‌వైజర్ సాయి, మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



దుద్యాల్: చిలుముల మైల్వార్‌లో ప్రారంభిస్తున్న మార్కెట్ కమిటీ అధికారులు

3, 4, 15 వార్డుల్లో..

మున్సిపల్ పరిధిలోని 3, 4, 15 వార్డుల్లో 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న యూజీడీ పైప్‌లైన్ పనులను మంజుల, ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మంజులముత్యంరెడ్డి, అనంత్‌రెడ్డి, డీఈ రాకేష్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ముత్యంరెడ్డి, షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ రైతుభరోసా నిధులను విడుదల చేయాలి

కుల్కచర్ల: రైతుభరోసా నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మతం రాజశేఖర్ పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా పథకం క్రింద ఇవ్వాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

◆ భక్తిశ్రద్ధలతో మాలధారణ

కొడంగల్: పట్టణానికి చెందిన 18 మంది భక్తులు బుధవారం అయ్యప్ప స్వామి మాలధారణ చేశారు. తాండూరులోని శ్రీ ధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు స్వాములకు మాలధారణ చేశారు. స్వాములందరూ ఒకేచోట ఉంటూ స్వామి దీక్ష చేయనున్నట్లు గురుస్వామి తలారి గోపాల్ తెలిపారు.

◆ కుల్కచర్లలో..

కుల్కచర్ల: బండవెల్కిచర్ల గ్రామ పరిధిలోని శ్రీ పాంబండ రామలింగేశ్వర దేవస్థానంలో బుధవారం కుల్కచర్ల అయ్యప్ప సేవా సమితి సభ్యులు మాలధారణను స్వీకరించారు. పాలమూరు ఈశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల అయ్యప్ప సేవా సమితి సంఘం అధ్యక్షుడు పట్లోళ్ల వెంకట్రాంరెడ్డితో పాటు పలువురు స్వాములు మాలధారణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాములు, చందు, గణేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

◆ కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి

కొడంగల్ రూరల్: ఈ నెల 11వ తేదీన కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలని ఎన్‌పీఆర్‌డి కొడంగల్ డివిజన్ నాయకుడు ఎస్ మారుతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సదరం సర్టిఫికెట్లు జారీ చేయడంలో అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ ముట్టడి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

◆ హక్కుల సాధనకు పోరాటం

కుల్కచర్ల: హక్కులసాధనకు ఐక్యంగా పోరాటాలు చేయాలని పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య పేర్కొన్నారు. కుల్కచర్ల మండలం నుంచి ఎమ్మార్పీఎస్ ధర్మయుద్ధ మహాసభకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాములు, వెంకట్రాములు, కొమ్ము శ్రీనివాస్, మొగులయ్య, తుప్పలి వెంకటేష్, లక్ష్మయ్య, చుక్కయ్య, జె.వెంకటయ్య, బుచ్చయ్య, వెంకటయ్య, లాలు, ఆనంద్ పాల్గొన్నారు.